## హెచ్చరిక

ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ చదువుతున్నారు. ఈ కథలు పెద్దలకు మాత్రమే ప్రత్యేకించి రాయిస్తున్నవి. సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ సెంటర్ సెన్సేషన్. (పిల్లలు చదవకూడదని అనుకుంటే) మీరు మాత్రమే చదువుకుని

# సెంటర్ సెన్సేషన్

చిన్నవాళ్ళు చదవకుండా జాగ్రత్తపడేందుకు ఒక సౌకర్యం కూడా వుంది. సెంటర్ సెన్సేషన్ కేవలం 'అడల్ట్ స్టోరీ' అనుకున్నవాళ్ళు ఈ కథ నాలుగు పేజీలు 'ఛక్'మని లాగేస్తే పుస్తకంనుంచి వేరై పోతాయి.

ఈ పేజీలని మీరు మంచి మూడ్‌లో వున్నప్పుడు మళ్ళీ చదువుకోడానికి అనుకూలంగా ఇంచక్కగా సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైల్ చేసుకోవచ్చు.

బొంపెల్లి పద్మ

# విన్యాసం



పెద్దలకు మాత్రమే

రాత్రి చూసిన సిన్మాలో హీరోయిన్ భొందు మల్లిలా.. 'ముద్దుగా!..ఎలాగుందనుకున్నావ్...?

పదో తరగతి 'సి' సెక్షన్‌లో ఉండే ఆ పిల్ల... అదేనోయ్... సుస్మిత... అచ్చంగా ఆ పిల్లలాగే వుంది... ఆ పిల్లనే సిన్మా మొత్తంలో ఊహించుకున్నా అనుకో! రాత్రి యింటికొచ్చాక మంచమ్మీద బోర్లాపడుకోవడం తప్పలేదు...''

'అదేం...?'

'మరేం జెయ్యను...నా పెళ్ళాం మూ్డ్రోజులు సెలవు పెట్టేసింది...' వీలైనంత బాధని ధ్వనింపజేస్తోంది ఆ గొంతు...

అప్పుడే ఏదో పనిమీద స్టాఫ్ రూంలోకి అడుగుపెట్టబోతున్న సుస్మిత చెవుల్లోకి దూరిపోయాయి ఆ మాటలు...

'ఎవరూ... మాట్లాడ్తుంటూ...! వీర్నారాయణ సార్ గొంతులాగుందే...?' అనుమానం. రెక్కచాటునుంచి తొంగిచూసింది... అచ్చంగా వీర్నారాయణే... తెలుగు మాస్టారే... ఎదురుగా రమేష్... సోషల్ మాస్టారు...! సుస్మితని కావ్యనాయికల్తో పోలుస్తూ అచ్చ తెలుగులో అంగాంగ వర్ణనలు కానిస్తున్నాడు... సిగ్గుతో చితికిపోయి గభాల్న వెనక్కొచ్చేసిందా పిల్ల... క్లాస్‌లోకి స్పీడ్‌గా వెళ్ళి బెంచ్‌మీద కూర్చుని నుదుట పట్టిన చెమటని వోణీ అంచుల్తో సుతారంగా అద్దుకొంది... అయోమయంగా వుంది ఆ పిల్లకి..

'సార్లు కూడా ఇల్లాగ మాట్లాడ్తారా...?' అనుకొంటోంది... మాటిమాటికీ ముక్కుని తుడుచుకొంది... తన క్లోజ్ ఫ్రెండ్ 'లావణ్య'తో ఈ మాటల్ని చెబ్దామనుకొని మళ్ళీ తెలీని అనుమానంతో ఆ మాటల్ని గొంతులోనే నొక్కేసుకొంది... లావణ్య తన మాటల్ని కొట్టిపడేస్తే... నమ్మకపోతే..!! 'పోన్లే..' అనుకుంది.

తర్వాతి పీరియడ్ — తెలుగు..

వీర్నారాయణ క్లాస్‌లోకి వొస్తూనే అందర్నీ వోసారి కళ్ళు చికిలించి చూసి.. తర్వాత అటెండెన్స్ తీసుకొన్నాడు. వీర్నారాయణ పాఠాలు బాగానే చెప్తాడు.. ఆ చెప్పడంలో ఎక్కడో కాస్త 'అతి' తాలూకు పాలు ఎక్కువగా ఉన్నట్లనిపిస్తుంది. ఆ క్లాస్‌లోని అమ్మాయిలకి... వీర్నారాయణ పాఠలే కాదు వీర్నారాయణ అంతే.. జుట్టంతా చిరంజీవి స్టయిల్లో వో పక్కకి దువ్వేసుకొంటాడు... రంగురంగుల బట్టలేసుకొంటాడు... కాళ్ళకి అంతెత్తు 'షూ' వేసుకొంటాడు...' టక్ చేస్కొని నడువుని గట్టిగా బెల్ట్‌తో బిగిస్తాడు... మొహానికెప్పుడు చూసినా బెల్లం రంగు కళ్ళద్దాలు... సెంటు వొళ్ళంతా పూసుకొస్తాడు.

అప్పటికే వో గదుగ్గాయి గొణుగుతుంది...

'ఆ పూసుకొచ్చే సెంటేదో మంచి వాసనొస్తే బావుణ్ణు... హాయిగా పీల్చుకునే వాళ్ళం..!' అనేసి... అందరూ కిసుక్కుమంటుంటారు..

ప్రస్తుతానికొస్తే...

'నాకీ రోజు పాఠం చెప్పబుద్ధవడం లేదు...' టేబులెక్కి కూర్చుని కాళ్ళాడిస్తూ.. చిద్విలాసంగా అన్నాడు వీర్నారాయణ...

'మరేం చెప్తారు...?' అని వినయంగా అడిగింది సుధ...

'ఏం చెప్పబుద్ధవుతుందేవిటి...

'వీరబాలిక'గా పేరుగాంచిన నాగమణి వెక్కిరింతగా అంది...

'రాధాక్రిష్ణులు... తెల్సుకదా...

'తెలీకేం... వాళ్ళిద్దరూ గొప్ప 'లవర్స్'టగా...?' గొప్పగా చెప్పింది నాగమణి...

'అబ్బో బానే తెల్సే...' వొళ్ళంతా కదిలేలా నవ్వాడు వీర్నారాయణ...

'వాళ్ళిద్దరి ప్రేమా' చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది...' యింకేదో అనబోతుంటే...

'అసలే పరీక్షలు దగ్గర పడ్తున్నాయ్... సిలబస్ అవలేదు... ఇప్పుడు వాళ్ళిద్దరి ప్రేమగురించి చెప్పుకోవడం అంతవసరం అంటారా...?' చివాల్న లేచి విస్సురుగా అనేసింది... లావణ్య... ఆ పిల్ల... అందర్లోకి తెలివైంది... క్లాస్ ఫస్ట్..!

'ఇదిగో లావణ్యా.. ఎప్పుడూ చదువేనా? కాస్త రిలీఫ్ కావొద్దూ..

**ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ రెండవ పేజీ చదువుతున్నారు**

.. అయినా నేనేం కాని విశేషాలు చెప్పడంలేదే.. 'యిదీ' కనీసం తెలియాల్సిన అవసరం వుంది...' మొహాన్ని కాస్త ఎర్రగా చేస్కొని అన్నాడు వీర్నారాయణ...' యిదీ అంటే రాధామాధవుల ప్రేమగాథ ...

కాస్సేపయ్యాక... మళ్ళీ తనే మొదలెట్టాడు...

'మీరు' ఫలానా...' సిన్మా చూశారా...?!' అనేసి

'చూశాం...' కొంతమంది గొంతులు ఒకేసారి పలికాయ్ ...

'ఆ సిన్మాలో మీకేసీన్ నచ్చిందీ...' కుతూహలంగా చూశాడు అందరి వేపూ...

'అదే... హీరోయిన్ తల్లి చనిపోయినపుడు.. ఏడుస్తుందే.. ఆ సీన్... ఎంత ఏడ్పొచ్చేలా వుందనీ...' అందో అమ్మాయి...


'హబ్బే... నాకైతే హీరోయిన్... హీరో కోసం ఎదురుచూస్తుందే... ఆ సీన్ నచ్చింది...'

చిలిపిగా నవ్వాడు వీర్నారాయణ... ఆ సీన్ ఎందుకు నచ్చిందీ అంటే... హీరోయిన్... హీరోని రకరకాలుగా అలా... యిలా... (పూలపాన్పులు... వర్షాలు)... ఊహించేసుకొంటుంది.

వెర్రిగా నవ్వారంతా... వెనకాతే..!

'రాధ ప్రేమ గురించి చెప్తానన్నాగా...! రాధ యమునా తీరాన ఎదుర్చూస్తోంది. పొద్దున్నుంచీ... కనురెప్పల అంచులు కూడా తగలకుండా... ఆమె కళ్ళలోంచి జారిన కన్నీటి బిందువులు ఎదలోయల్లోకి జారి జాకెట్టంతా తడిసిపోతోంది... యింతలో వొచ్చాడు మాధవుడు





... కాస్సేపు అలక నటించి ఆపైన అల్లుకుపోయింది రాధ... నల్లనయ్య రాధ వక్షద్వయం మీద తలాన్చి...' తన్మయంగా చెప్తుకుపోతున్నాడు వీర్నారాయణ...

'అదేవిటీ... రాధ ప్రేమని... ఏదో చెప్తున్నారే...?' ఓ పిల్ల కళ్ళు యింతింతలు చేస్కొని పక్కనున్న పిల్లని అడిగింది...

'నాకేం తెల్సు.. అదేనేమో ప్రేమంటే'...! అమాయకంగా కళ్ళు గుండ్రంగా తిప్పిందా రెండో పిల్ల..

యింతలో బెల్ విన్పించి... వీర్నారాయణ వెళ్ళిపోయాడు...

అప్పటివరకూ తలపట్టుక్కూర్చున్న లావణ్య... తలొంచుకొని కూర్చున్న సుస్మిత ఇద్దరూ ఒకేసారి ఊపిరి పీల్చుకొన్నారు...

* * * *

లంచ్ అవర్ —

స్టాఫ్ రూం కారిడార్లో తలొంచుకొని నడుస్తున్న లావణ్య... ఒక్కసారిగా ఉలిక్కిపడింది. లోపల్నుంచి వీర్నారాయణ నవ్వుల్తో కూడిన మాటలు స్పష్టంగా విన్పిస్తున్నాయ్...

'ఇందిర ఏదో సాహితీ గ్రంథాలంటూ యిన్నేసి పుస్తకాలు తెచ్చి చదువుతుంది...? అవన్నీ 'బూతు' పుస్తకాలే... మొగుడు అరవయ్యేళ్ళ ముసలాడు... అందుకే పుస్తకాలు చదివి తన బాధని తీర్చుకొంటోంది... ఐనా పుస్తకాలు చదివితే ఏం లాభం గురూ..! ప్రాక్టికల్స్ చేయాలిగానీ... ఓ సారి ట్రై చేద్దామా!..?!''

కితకితలు పెట్టినట్టుగా నవ్వుతున్నాడు రమేష్...

'అవును గురూ... లక్ష్మి మొగుడు వొట్టి 'పస' లేనివాడటగా...? అందుకనేమో మగాళ్ళతో మాట్లాడటానికి విరగబడిపోతోంది... నాతో మాట్లాడదుగానీ... లేకపోతేనా ఈ పాటికి ప్రొసీడైపోదును...' గట్టిగా నవ్వుతున్నాడు వీర్నారాయణ..

ఒక్క నిమిషం స్తబ్ధంగా నించుండిపోయింది లావణ్య... ఆ పిల్ల మరీ ఆ మాటలకి అర్థం తెలియని స్థితిలో లేదు... కానీ ఆ మాటలే మింగుడుపోవడం లేదు... గౌరవనీయమైన వృత్తిలో వుంటూ ఎలాంటి మాటలు...''

ఒక్కసారిగా తల విదిల్చుకొంది... 'ఏ రాయయితేనేం..., అన్నట్లు ఏ వృత్తిలో వుంటేనేం బుద్ధే అలాంటిదైతే...' విరాగ్గా వెనక్కొచ్చేసింది...

ఆ రోజు తను విన్న మాటల్ని తేలిగ్గా తీసివడేసి — మర్చిపోయిన లావణ్య యింకోరోజు విన్న మాటల్ని తేలిగ్గా తీసివడేయలేకపోయింది.

'లావణ్య... వొట్టి పొగరుది.. ఎవడు చేస్కుంటాడోగానీ లక్కీ ఫెలో...

పొగరుబోతు ఆడాళ్ళు మంచమ్మీద అద్భుతంగా ఉంటారట... ఆ పిల్లకు పొగరేకాదు... నరాల్ని గిజగిజలాడించే వొళ్ళూ వుంది.. వోణీ వేస్కున్నపుడు ఆ నడువుని చూశావూ...? అహా.. గట్టిగా వాటేసుకోబుద్ధవుతుంది...' వీర్నారాయణ మాటలకి అవుననేసి వొంత పాడ్తున్నాడు రమేష్...

చివుక్కుమన్పించింది లావణ్యకి... వొళ్ళంతా కుంచించుకుపోయినట్లనిపించింది... కోపంగా... విస్సురుగా వొచ్చేసింది క్లాస్‌రూంలోకి... ఖాళీ పీరియడ్‌లో ఓ చోట చేరారంతా లావణ్య, సుస్మిత,

**ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ మూడవ పేజీ చదువుతున్నారు**

జానకి మొ, వాళ్ళంతా...

'ఈ వీర్నారాయణ సార్ నోటికి అడ్డూ అదుపూ లేకుండా పోయింది...' ముక్కుపుటాలెగరేసింది లావణ్య...

'ఏం..?'

'ఇష్టం వొచ్చినట్లు మాట్లాడ్తున్నాడు.. ఈ రోజు నవ్వన్నాడు... రేపొద్దున్న మిమ్మల్నీ అంటాడు...' అనేసి ఆ రోజు తమవిన్న మాటల్ని చెప్పేసింది.

'నీకో విషయం చెప్పనా...!!' సుస్మిత నెమ్మదిగా అని...

'నన్నూ అన్నాడు అలాగే... ఎప్పుడో...'

'అవును... కాళ్ళూ చేతులూ తగిలిస్తూ ఆనందపడిపోతాడు...' వాణీ అంది...

'హు... నన్నయితే ఏవన్నాడో తెల్సా...? నేను రెండు జన్మలకి సరిపోయేంత ఉన్నానట...' అంది సిగ్గుగా జానకి... ఆ పిల్ల కాస్త బొద్దుగా వుంటుంది...

'లావణ్యమ్మా... వీర్నారాయణ సార్ రమ్మంటున్నాడు...' వీరమ్మ వొచ్చి పిల్చింది...

'వెళ్ళు... ఏం పని పడిందో అయ్యగారికి...' అంటూనే సర్దుకుపోయారంతా...

'ఏవిటి.. సర్...! గుమ్మంలోంచే అడిగింది లావణ్య...


'యిదిగో... ఈ కాసిన్ని పేపర్లు దిద్దిపెద్దూ...! నాకు తీరిక లేదు..' రిక్వెస్టింగ్‌గా అన్నాడు వీర్నారాయణ...

'సరే యివ్వండి...' విసుగ్గానే అందుకొంది లావణ్య...

'ఎప్పుడివ్వాలి...!!' మళ్ళీ తనే అడిగింది.

'రేపు సాయంత్రం మా యిం

తక్షణ చికిత్స — కుట్టుపనిలో




చిన్నచిన్న గాయాలు ఎప్పుడైనా తగలవచ్చు. వాటికి తక్షణ చికిత్స హ్యాండీప్లాస్ట్. అంటే సూపర్ రక్షణ. దీనిలోని ప్రత్యేకమైన ఔషధ పదార్థం క్రిముల్ని తక్షణం హతం చేస్తుంది. గాయాన్ని నయంచేస్తుంది.

సదా అందుబాటులో ఉంచుకోండి హ్యాండీప్లాస్ట్.
ఎప్పుడు అవసరం వస్తుందో ఎవరికెరుక!




నయంచేసే పట్టీ

బి డి ఎఫ్... బియర్స్‌డార్ఫ్ ఎజి, జర్మనీ వారి సహకారంతో
బియర్స్‌డార్ఫ్ ఇండియా లిమిటెడ్ వారిచే తయారుచేయబడినది. HTA 1991 R



తిండి

''నైజామ్ నవాబుకి చాలామంది భార్యలుండేవారట. వాళ్ళకేం పెట్టేవాడో ఏమో?'' అన్నాడు సుబ్బారావు

''వాళ్ళకేం పెట్టాడో వదిలై. ఆయనేం తినేవాడో తెలిస్తే బావుండేది'' అన్నాడు కుమార్

—పి.హిమజాదేవి (చిలకలూరిపేట)

ట్లో యివ్వు...

* * * * *

కరెక్ట్ చేసిన పేపర్లని తీస్కొని వీర్నారాయణ యింటికి వెళ్ళింది లావణ్య... వెళ్ళేప్పటికి వీర్నారాయణ ఒక్కడే ఉన్నాడు...

'రా... రా...' హడావిడిగా ఆహ్వానించాడు...

మీ మిసెస్ లేరేం.. సర్... యింట్లోకి తొంగిచూస్తూ అడిగింది లావణ్య...

'వాళ్ళక్కయ్య వాళ్ళింటికి వెళ్ళింది... కూర్చో లావణ్యా...' బెడ్ వైపు చూపించాడు...

'రః కాసిన్ని నువ్వే కరెక్ట్ చెయ్...' అంటూనే వో పది పేపర్లు లావణ్య ముందరేశాడు....

లావణ్య పేపర్లు చూస్తుంటే.. వీర్నారాయణ కాఫీ కలుపుకొచ్చాడు...

'వొద్దు సర్...' గభాల్న అంది లావణ్య...

పర్లేదు తాగు... లేదంటే నేనే తాగించాల్సొస్తుంది...' అదోలా అన్నాడు వీర్నారాయణ... లోపల్లోపల గొణుక్కుంటూనే తాగింది లావణ్య...

'యిదిగో... దీనికి ఆన్సర్ యిలాగ కరెక్ట్ చేయాలి...' అంటూనే లావణ్య పక్కనే కూర్చుని చూయిస్తున్నాడు... భుజం మీద వీర్నారాయణ ఊపిరి వేడిగా తగుల్తోంది లావణ్యకి...

యింతలో... గేటులోంచి వొస్తూ కన్పించింది వీర్నారాయణ సతీమణి... లావణ్యకి... హఠాత్తుగా ... వీలైనంత హస్కీ వాయిస్‌తో' అవునూ... మీ మిసెస్ ఎలా వుంటుంది మీతో...' అడిగింది లావణ్య...

'నిజం చెప్పొద్దూ... వొట్టి తెల్లగుర్రం... బెడ్ మీద రాయిలాగా బిగుసుకు పోతుంది... రాయన్నా కదిలిస్తే కదుల్తుంది... అంతకన్నా ఘోరం... పైగా వొట్టి అనుమానపుది....' అంటూనే భుజం మీద చెయ్యేసి నొక్కి...

'నీలాంటి పొగరున్న పెళ్ళాం అయితే బాగున్ను...' లావణ్య మీదకి మొహాన్ని వొంచబోతుంటే ... తలుపు పెద్ద శబ్దంతో చప్పుడు చేసింది... గుమ్మంలో ఎర్రగా చూస్తూ వీర్నారాయణ భార్య...

'మీ మిసెస్ వొస్తుందేమో... యిప్పుడొద్దు... యింకెప్పుడైనా అని చెప్పినా... విన్పించుకున్నారు కాదు ...!!' వీలైనంత కంగారుని నటిస్తూ గభాల్న ఆ యింట్లోంచి వొచ్చేసింది లావణ్య...

ఇంకొద్ది రోజులకి...

వీర్నారాయణ ఆ ఊర్నుంచి ట్రాన్స్‌ఫర్ చేయించుకొన్నాడు...

వచ్చేవారం మరో

సెంటర్ సెన్సేషన్ *